అరుదైన కళాప్రదర్శనముగల
చిత్రపటములు
వివిధ రకములలో వందలకొలది
స్టాకులో వున్నవి
కాంటిన్యుకు వ్రాయుడు:
Picture Novelties.
Putlighar, Amritsar.
3 (2-33)

ఆంధ్రపత్రిక

300060

మద్రాసు రేసులు
1946-47
జనవరి మీటింగు
14-1-47 మంగళవారము
వెంకటగిరి మహారాజ
మెమోరియల్ కప్

The Andhra Patrika, Madras. } Regd No. 1118. Vol. 33 MONDAY 13th JANUARY 1947 No 241 వెల ఒకఅణా { Founder: K.Nageswara Rao.

పాకిస్థాన్‌నుకూడా చేర్చి సమస్త ముస్లిం రాజ్యకూట స్థాపన

ఏదేశమైనాగాని ప్రపంచంపై ఏకైక ఆధిపత్యం వహించడానికి వీలులేకుండా చేయాలని బైరన్స్

"అంతర్జాతీయ శాసనాలద్వారా శాంతిని కాపాడాలి"

క్లీవ్‌లాండ్, జనవరి 11: "పరస్పరం సహకరించి, ధర్మమార్గాన కృషిచేయడంతో కృషిచేసినట్లయిన, ప్రపంచానికి శాశ్వతశాంతిని చేకూర్చగలమనే అశాభావం నమ్మకం, మన విజయదినోత్సవం జాతీకంటె జాతి యిష్టపడి అధికంగా ఉంది" అని యునైటెడ్ స్టేట్సు విదేశాంగ వ్యవహార సమితి, బైర్నెస్ (ఒక అమెరికన్ పత్రికా యాజమాన్యానికి యేర్పాటు చేయబడ్డ సభలో ఉపన్యసిస్తూ బేర్నెస్ బైరన్స్ అన్నాడు.) తన యౌవనదినాలి విరమిస్తూ, అమెరికా విదేశాంగ రాజనీతికి నాయకుడుగా తన జీవితంలో బైరన్స్ చేసిన కట్టకడపటి ఉపన్యాసమే.

"శాంతికాలప్రపంచంలో వివిధ దేశాల మధ్య పరస్పర సహకారం నెలకొల్పుదమని గత పంచవర్షములా మనం చేసిన యత్నాలు అనుగుణంగా విఫలమయ్యే టట్లు కన్పించాయి. కాని మన యత్నాలలో కృతనిశ్చయంతో ముందుకు పాకిపోగలిగాం. యుద్ధంలో మనశక్తిని ప్రదర్శించాం. అలాగే శాంతికాలంలోగూడా ప్రదర్శించాలి. మనశక్తిని సక్రమంగా ఉపయోగిస్తే ఒక్క మనపుత్ర పౌత్రులకేగాదు ప్రపంచంలో ప్రదేశభావిపంతితిగూడా శాంతియుత ప్రపంచాన్ని అందు నానాటికి విస్తృత మయ్యే మానవ స్వాతంత్ర్యాలతో, అభ్యుదయాన్ని మనం సంక్రమింప జేయగలిగిన వాళ్లమౌతాం. ఈ మానవ స్వాతంత్ర్య సాధనకే గత చరిత్రలో మనం కృషిచేశాం. అలాగే భవిష్యత్తులో యే తత్వాన్నయినా మన ధర్మాన్ని మనం నిర్వర్తించాలి."

తన రాజీనామా విషయమై బైరన్స్ యేవిధమైన ప్రసక్తి తేలేదు. తిరువాతి రష్యాను గురించి మాట్లాడుతూ బైరన్స్ యిలా అన్నాడు.

"పరమాణుశక్తిని కంట్రోలు చేయాలని అన్ని దేశాలు ఒడంబడికద్వారా అంగీకరించినప్పుడు, యిందుకు భిన్నంగా యే

(2 వ పేజీ చూడుడు)

ఆయుధశాసన సవరణ

పటేల్ సంకల్పం

["ఆంధ్రపత్రిక" విశేషము]

న్యూఢిల్లీ, జనవరి 11: కేంద్రప్రభుత్వ హోంశాఖామంత్రి సర్దార్ పటేల్ భారతదేశ ఆయుధ శాసనాన్ని సవరణచేయడానికి నిర్ణయించుచున్నట్లు తెలుస్తున్నది. కత్తులు తయారుచేయడం, దగ్గర వుంచుకోవడం, వెంటతీసుకుపోవడం ఈ సవరణ ప్రకారం నేరమవుతుంది. ఇటీవల భారతదేశంలో చెలరేగిన మతరంపూ అశాంతిలో కత్తులను దారుణంగా ప్రయోగించడం సంభవించింది, కాబట్టి ఈ శాసనాన్ని సవరణ చేయవలసిన అగత్యం ఏర్పడింది. మామూలుగా నిష్కులబద్ధవుండే కృపాణ అవిషయంలోకూడా కొన్ని నియమాలను ప్రభుత్వం ఢిల్లీరాష్ట్రంలో అమలుపరచబోతున్నది. ఢిల్లీ, పంజాబు రాష్ట్రాలతో తప్ప మిగతచోట్ల కృపాణంవిషయమై కొన్ని నియమములు ఇప్పటికే అమలులో వున్నది. రేపు జరగబోతున్న బడ్జెట్ సమావేశంలో కేంద్రశాసనసభ ఈ సవరణచట్టాన్ని ఆమోదిస్తుంది.

ఇదే తన అభిమతమని అబ్దుల్లారాజు ప్రకటన

టర్కీతో ట్రాన్స్‌జోర్డాన్ స్నేహ ఒడంబడిక

ట్రాన్స్ జోర్డాన్ రాజు అబ్దుల్లా

అంకారా, జనవరి 11: "ఇస్లాం మతానికి చెందిన సమస్త అరబ్బీరాజ్యాలను, టర్కీ, ఆఫ్ఘనిస్థానం, పర్షియా, ఉత్తరాఫ్రికా, భారతదేశంలో ముస్లింలీగు కోరుతున్న పాకిస్థాన్ మొదలైన అరబేతర రాజ్యాలను కలిపి సమగ్రమైన ఏకకూటంగా తయారు చేయవలసిన్నదే నా అభిమతం," అని ట్రాన్స్ జోర్డాన్ రాజు అబ్దుల్లా ఇక్కడ జరిగిన పత్రికావ్రతినిధుల సమావేశంలో ప్రకటించాడు. అబ్దుల్లా రాజుగారు ప్రస్తుతం టర్కీ అధ్యక్షుడు ఇనోనూ అతిథిగా ఇక్కడవున్నారు. టర్కీ-ట్రాన్స్‌జోర్డాన్‌ల మధ్య స్నేహబడంబిక చేసుకోదలచినట్లు కూడా ఇతడు అంకారాకు ప్రయాణమై వెళ్లుతూ అని వున్నాడు.

అంకారాలోని సుప్రసిద్ధ మసీదులలో ఒకటైన జామియా మసీదు ఇతడు నిన్న దర్శించాడు. అంకారా నగరం నుంచి వీరు నేటి సాయంత్రం ఇస్తాంబుల్ నగరానికి వెళ్లుతారని తెలుస్తున్నది. ఇస్తాంబుల్ నగరంలో వీరు మూడురోజులపాటు మకాం వేస్తారు.

టర్కీ - ట్రాన్స్‌జోర్డాన్ స్నేహ ఒడంబడిక

ఇస్తాంబుల్, జనవరి 11: టర్కీ, ట్రాన్స్‌జోర్డానులమధ్య స్నేహ ఒడంబడిక కుదిరింది. నేటిరాత్రి అంకారాలో సంతకాలు చేసుకున్నారు.

విద్యాబోధకులకు ఛార్టరు

శ్రీ సి. రాజగోపాలాచారిగారి సూచన

బొంబాయి, జనవరి 11: శ్రీ సి. రాజగోపాలాచారిగారు నేడు ప్రముఖ కేంద్రవిద్యా సలహాబోర్డులో ఉపన్యసించుచు విద్యాభివృద్ధి కార్యక్రమములో మనము చేయవలసిన దంతేం కలదని ఈ రెండురోజుల చర్చలవల్ల తనకు స్పష్టమైనదని చెప్పి యిట్లన్నారు: మరియు ఇటీవల మనం చక్కదిద్దవలసిన్నవి జాగ్రత్త, దీక్షకల స్త్రీలును, పురుషులును అధిక ప్రయోగములకు చేయవలసియుండును. ఒక విద్యా విధానమును అమలుచేసి, అది తగినదా కాదాయని పరీక్షింపవలసి యుండును. వారిట్లు చేయుటకు భారతప్రభుత్వమువారును, విశ్వవిద్యాలయములవారును ఒక ఛార్టరు నిచ్చెదరని ఆశించుచున్నాను. మనప్రజలను విద్యావంతులనుచేయు సమస్య మహత్తరమైనది ఈపని మనము సాధింపవలసిన యెడల ఒక విధానమును అమలుచేసి చూచుట, తప్పులుచేయుట, ఆ తప్పులను సవరించుకొనుట తప్ప అన్యమార్గములేదు పైనుండి ఒకే ఒక పద్ధతిని అందరిపై బలవంతముగా ప్రవేశపెట్టుట మార్గమును ప్రోత్సహింప నిరాకరించుట యికముందు పనికిరాదు.

లాంచార్ గ్రామానికి మహాత్ముని రాక

ముస్లిం స్త్రీ పురుషుల స్వాగతం

లాంచార్, జనవరి 11: గాంధీజీ ఈ ఉదయం 8-45 గంటలకు లాంచార్ గ్రామం చేరారు. జగత్పూర్ నుంచి ఉదయం 7.45 గంటలకు బయలుదేరి, రెండున్నర మైళ్ళ దూరాన్ని ఒక గంట సేపులో నడిచారు.

లాంచార్ నుంచి మహాత్ముడు 17-వ తేదీన కారపగాకు బయలుదేరుతాడు. లాంచార్‌కు కారపగాకు మధ్యదూరం ఒకటిన్నర మైళ్లు మాత్రమే.

నవఖాలీ జిల్లా పోలీసు సూపరింటెండెంటు ఎం. ఏ. అబ్దుల్లా గారు ఈ ఉదయమే జగత్పూర్‌కు వచ్చి, జగత్పూర్ నుంచి గాంధీజీతోపాటు లాంచార్‌కు వచ్చారు.

నేటి ప్రాతఃకాల ప్రార్థనానంతరం మహాత్ముడు కొద్దిసేపు నిద్రపోయినాడు. ఐదే, లాంచార్‌కు కాలినడకన బయలుదేరి ప్రయాణం ప్రారంభించాడు. మహాత్ముని దర్శనార్థం ప్రజలు మార్గ మధ్యంలో అక్కడక్కడ చేరి నిలిచారు. వారిలో ఒకచోట ఒక ముస్లిం, ఆయన సంతానమూ గాంధీజీని దర్శించి కొబ్బరికాయలు బహూకరించారు.

మహాత్ముడు లాంచార్‌లో ప్రవేశించగానే, స్త్రీలు "ఉలువ్వనీ" చేసి తమ సంప్రదాయాను సారంగా స్వాగతించారు. కొంతమంది చిన్నపిల్లలు గాంధీజీ మెడలో పూలమాలలు వేశారు.

మనోరంజన చౌదరిగారు గాంధీజీకి ఇక్కడ అతిథి. అతిథి గృహంలో ప్రవేశించడానికి పూర్వం మహాత్ముని ఆ గ్రామంలోని కొన్ని నివాసాలకు తీసుకువెళ్లి చూపించారు.

శ్రీమతి సలాంకన్యా నిరశనవ్రతం

పరిస్థితి ఆందోళనకరంగా వున్నట్లు గాంధిజీకి వార్త

జగత్పూర్ (నవఖాలీ), జనవరి 10: గాంధిజీ ఆశ్రమవాసి శ్రీమతి అంటోనీ సలాంకన్యా ఇప్పటికి 15 రోజులనుంచీ నిరశనవ్రతం సాగిస్తున్నారు. నేటితో 15-వ రోజు పూర్తియయింది. ఈమె పరిస్థితి ఆందోళనకరంగా పరిణమించినట్లు ఇక్కడ గాంధిజీకి కబురొచ్చినట్లు వర్తమానాలవల్ల తెలుస్తున్నది.

ఈమె నిరశనవ్రతం చేస్తున్నది కిరోంధి గ్రామంలో. ఈమె నిరశనం గురించి గాంధిజీ ఎప్పటికప్పుడు తెలుసుకుంటూనే వున్నారు. మహాత్ముడు తన శాంతియాత్రలో కిరోంధి గ్రామానికి జనవరి 20-వ తేదీకాని చేరరు.

ఇండియా కార్యదర్శి ఉద్యోగులకు దాదాపు 13 కోట్ల రూ. పరిహారం

అఖిలభారత సర్వీసుల భవిష్యత్తు విషయమై పటేల్‌తో హెండర్సన్ సంప్రతింపులు

న్యూఢిల్లీ, జనవరి 11 అ. భా. సర్వీసుల భవిష్యత్తు విషయమై ఇండియా ప్రభుత్వ హోంశాఖామంత్రి సర్దార్ పటేలుగారికిని, భారతసహాయ కార్యదర్శి ఆర్థర్ హెండర్సన్‌గారికిని వారము రోజులనుండి జరుగుచున్న సంభాషణలు రాబోవు వారాంతమువరకు జరుగునని అనుకొనుచున్నారు. రాబోవువారాంతమున ఇంగ్లండు వెళ్ల హెండర్సన్‌గారు యేర్పాటు చేసికొనియున్నారు. భారతకార్యదర్శి ఆఫీసునుండి సర్వీసులను అంతం చేయుట ఈ సంభాషణల ఉద్దేశ్యమైయున్నది. ఏ వరములపై నానిని అంతమొందించవలెనను విషయమునుగూర్చి హెండర్సన్ భారతదేశమునుండి బ్రిటిషుప్రభుత్వము నిర్ణయించుటకు పూర్వమే బ్రిటిషు భారతదేశము లకుగల్గు రాత్రిప్రయోజనములు జరిగియుండెను. పరిహారమిచ్చుట నిర్ధారణమును తాత్కాలిక ప్రభుత్వము అంగీకరించదని, అందువల్ల ఆఫీసరు రిటైరులకు ప్రోత్సాహమిచ్చుటకు, పరిహారసంబంధములను చిక్కుదేలుచూడ కలుగునని మొదటికి బ్రిటిషు ప్రభుత్వమునకు తెలపబడెను. ఐదవ్వటికి ప్రత్యేక సంధర్భములలో పరిహారమొసంగు విషయము ఉత్పన్నము కావచ్చునని అంగీకరింపబడెను. ప్రస్తుత సంభాషణలు రాతిక్రోధకారులు తెలియయున్నది ఐదవ్వటికి హెండర్సన్‌గారు ఇంగ్లండువెళ్లి ఇండియామంత్రితో చర్చించువరకు నిశ్చయమగు పక్షము వెలువడదు.

1947 పం॥ మార్చిలో కంట్రాక్టులు రద్దగును. ఈ కాంట్రాక్టులు అటు తరువాత అమలులోనుండుట కంగీకరింపరు. ఈ సర్వీసులకు చెందిన అధికారుల నుండిరక్షణ సమాధానములను దృష్టిలో నుంచుకొని పరిపాలనా సంబంధములను యేర్పాటు చేసికొనుటకు తాత్కాలిక ప్రభుత్వమువారికి రెండువేలమంది వ్యక్తిగతి యుండును.

ఇండియామంత్రి సూచనల ననుసరించి భారత ప్రభుత్వమువారు దాదాపు 13 కోట్ల రూపాయల పరిహారము చెల్లింపవలసియుండును. సయిమ్ ది ఐ. సి. ఎస్. ఆఫీసరుకు (ప్రతిలో సగము మంది భారతీయులు) 400 మంది ఇండియన్ పోలీసు ఆఫీసరుకు (ప్రతిలో 240 మంది భారతీయులు) పరిహారము చెల్లింపవలసి యుండును.

భారతదేశానికి ఈ అర్ధసంవత్సరానికి 4 లక్షల 10 వేల టన్నులబియ్యం

అంతర్జాతీయ ఆహారసంఘంవారి పంపకం

వాషింగ్టన్, జనవరి 11: అంతర్జాతీయ తాత్కాలిక ఆహారసంఘంవారు ఈ సంవత్సరముయొక్క ప్రథమార్ధభాగంలో భారతదేశానికి 4 లక్షల 10 వేల టన్నుల బియ్యం సప్లయి చేయబడవలెనని నిశ్చయించారు

16 లక్షల 83 వేలటన్నులు. మిగతలు దేశాలలో ఇవుడు లభించగల బియ్యం సప్లయియగుచున్నా భారతదేశాలకనీస అవసరాలకైనా సరిపోదని, అందుకాలంలో నున్న బియ్యంపరిమాణం భారతదేశాలన్నీ కలసి కోరిన మొత్తములో నూరింట 50 వంతులైనా లేదనీ, ఆహారసంఘంవారు ప్రకటించారు. బర్మా 1947 వ సంవత్సరం ప్రథమార్ధభాగంలో ఏ ఇతర దేశమూ ఎగుమతి చేయునంత బియ్యం ఎగుమతి చేస్తుంది. ఈ ఆరునెలల్లో బర్మా ఎనిదేశాలకు మొత్తంమీద 800,000 టన్నులు సప్లయి చేస్తుంది; ఇందులో 386,000 టన్నులు భారతదేశానికి ఎగుమతి చేయబడతాయని బర్మా తరువాత సయామ్ వస్తుంది; సయామ్ సైనాకు 25000 టన్నుల బియ్యం ఉచితంగా సప్లయిచేయుటమే కాకుండా ఇంకో 3,75,000 టన్నులు ఇతరదేశాకు కూడా ఎగుమతి చేయవున్నది. అమెరికా యునైటెడ్ స్టేట్సు 1,60,000 టన్నులు ఫిలిప్పీన్ దీవులకు సప్లయి చేస్తుంది. ఇండోచైనా సప్లయి చేయవలసిన 1,25,000 టన్నులు పసిఫిక్‌లోనూ, ఆఫ్రికాలోనున్న ఫ్రెంచి ఆధీనప్రాంతాలకు రవాణా చేయబడతాయి. ఆహారసంఘంవారు సప్లయికావలసిన మొత్తంలో 19,900 టన్నుల బియ్యం మాత్రం యెవ్వరికీ పంపకంచేయకుండా నిలవలో ఉంచారు.

ఆహారసంఘం భారతదేశానికి 4 లక్షల 10 వేల టన్నుల బియ్యం కేటాయించినందుకు ఇక్కడి భారతీయ అధికారవర్గాలు సంతృప్తిని వెల్లడించినవి. ఆహారసలహాదారైన డా. వి. కె. ఆర్. వి. రావుగారు బియ్యం కమిటీతోనూ, కేంద్రకమిటీతోనూ, ఆహారసంఘంతోనూ జరిపిన దీర్ఘకాలపు సంభాషణలవల్ల ఫలితంగా భారతదేశానికి ఇంతమొత్తం లభించింది. అడిగినంతా ఇవ్వకపోయినప్పటికీ, ఆశపడుతున్నదానికంటే ఎక్కువ లభించిందని, ఇక్కడివారు సంతుష్టి చెందుతున్నారు. అదీ గాకుండా కేటాయించబడిన మొత్తంలో అధికభాగం పొందుచున్న బర్మాయే సప్లయి చేయవలెనని నిర్ణయించారు. ఇందువల్ల బియ్యం దిగుమతి చేయించుకోవడం సర్వవిధాల సులభమవడమే కాకుండా, మంజూరు చేసిన మొత్తం సమయానికి సప్లయికాకపోవన్న భయంకూడా తొలగిపోయింది.

రష్యాతో విరసంగా ప్రవర్తించడంయుద్ధాన్ని తెచ్చిపెట్టడమే

—హెన్రీ వాలెస్

వాషింగుటన్, జనవరి 11: అమెరికా వాణిజ్య శాఖామంత్రిగా పనిచేసి విరమించిన హెన్రీ వాలెస్ గతరాత్రి రేడియోలో ప్రసంగిస్తూ ఇలా తెలియచేశాడు.

"ప్రపంచంలోని మిగతా దేశాలన్నీ కలసి ఒక్క సోవియెట్ రష్యాపై యుద్ధం చేయవలెనన్నది చర్చిల్ అభిమతంగా కనిపిస్తున్నది. ఈ వాదనను తలుపుతుంటేనే నాకు అపరిమితమైన ఆందోళన కలుగుతున్నది.

కొన్ని పరిస్థితులలో వౌర్జన్య లోకనీతి బ్రిటన్‌గాని, అమెరికాగాని రష్యాపై ఏటం బాంబును ప్రయోగించడం జరుగుతుంది. రష్యాతో బ్రిటన్ అమెరికాలు పోటుగా, విరసంగా ప్రవర్తించడం, దానితో తప్పనిసరిగా యుద్ధం తెచ్చిపెట్టుకోవడమే అవుతుంది పోలెండు. చెకోస్లొవేకియాకు బుంద సహాయాన్ని నిరాకరించడం ఆ దేశాలను పూర్తిగా రష్యా ఆధిపత్యంకిందికి పోయేటట్లు చేయడమే తద్వారా మరొక యుద్ధానికి దోహదం చేసినట్లవుతుంది"

భారతప్రభుత్వ రాజకీయ శాఖ త్వరలో రద్దు కావచ్చును

న్యూఢిల్లీ, జనవరి 11: భారతదేశ రాజకీయశాఖ త్వరలో రద్దుచేయబడవచ్చునని, రాజకీయశాఖ రద్దుచేయబడిన తరువాత పరిహర్దు రాష్ట్రాలలోనూ పరిహర్దు జాతి ప్రాంతాలలోనూ, బలూచిస్థాన్‌లోనూ ఆయా పనులను ఏవిధంగా నిర్వర్తి చేయవలెనన్న విషయమై, సమీప రోజులలోనే ఇండియా ప్రభుత్వాలకు సలహాలు, పరిహర్దురాష్ట్రి గవర్నరు జనరల్ జీలాన్ కారో, ప్రధాని ఖాన్ ఖాన్‌సాహెబ్, రాజప్రతినిధి ఏజెంటు జనరల్ సర్ జార్జ్ క్రేయన్, విదేశాంగ గృహశాఖలకు చెందిన అధికారులు కలసి చర్చలు జరిపారని, వీరు ప్రకటించబడింది. సర్ జీలాన్ కారో, ఖాన్ ఖాన్‌సాహెబ్‌గారలు పెషావర్‌కు ఇవాళ బయలుదేరుతారని అనుకుంటున్నారు.

రాజీగంజి లీగ్ నాయకులకి మరణ శిక్ష

మతకర్యలలోంచి ఒక కుఱ్ఱవాడినిహత్యచేసినవేరం

[illegible]

ఆరు మాసాల్లో జమీందారీలు పోతవని మద్రాసుమంత్రి ప్రకటన

పోలవరం, జనవరి 11: శ్రీ పి. ఎస్. కుమారస్వామి రాజాగారు, వ్యవసాయశాఖ మంత్రి గతివారం పోలవరం ప్రాజెక్టు సందర్శించుటకు వచ్చినపుడు తాలూకా కాంగ్రెసు సంఘంవారు ఏర్పాటుచేసిన బహిరంగ సభకు హాజరయ్యి ప్రసంగించుచు యిట్లు తెలిపిరి:-ఆరునెలలు లేక ఏడాదిలో జమీందారీలు తొలగిపోతాయి. భూములన్నీ రయితువారీ పద్ధతికి వస్తాయి. అంతవరకు జమీందారీ రయితులు తమ యిబ్బందులు తొలగుటకు ఓర్పు వహించాలి. రయితులకు ప్రజలకు ఎక్కువ సౌకర్యాలిచ్చుటకు, మధ్యతరగతి వారు పూర్తిగా క్రొత్త పన్నులు విధించబడనున్నవి. ఆ భారం పెద్ద భూస్వాములపైనే పడును. కనుక ప్రజలు యీ విషయంలో ప్రభుత్వమువారికి తోడ్పడవలెను." బందరుట్రస్టీకి రయితులకొన్ని విన్నపాలు పోయగా తమ ప్రతినిధులుగా బాపిరెడ్డిగారిద్వారా ప్రభుత్వానికి విన్నవించి కార్యం సాధించుకోమని ఆంధ్రులకు సలహా యిచ్చారు.

లోటస్ బిస్కట్ కంపెనీవారి సంక్రాంతి కానుక
నవీనపద్ధతులతో ఆధునికయంత్రములపై తయారైన
లోటస్ బిస్కట్లు
శ్రేష్ఠమైనవి. అతిరుచికరమైనవి. ధరల వివరములకు నేడే వ్రాయండి.
ది లోటస్ బిస్కట్ కంపెనీ,
పోస్టు బాక్సు నెం 10, బెజవాడ.

త్వరపడుడు! ఇప్పుడే వెలువడినది. త్వరపడుడు!!
శ్రీమద్భగవద్గీత (తెలుగు)
(వ్యాఖ్యాత: శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావుగారు)
చతుర్థ ముద్రణము: వెల రూ. 4-0-0
(పోస్టేజి ప్రత్యేకము)
సంస్కృతమూలము. శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావుగారు వ్రాసిన తెలుగు టీకాతాత్పర్యవిశేషార్థ వివరణములు గల 400 పుటల గ్రంథము. గీతాధ్యయనము చేయువారికి మిక్కిలి ఉపయుక్తమైనది. ఖద్దరు బైండు.
మేనేజరు, ఆంధ్రగ్రంథమాల,
7, తంబు చెట్టి వీధి — జి. టి. మద్రాసు.

కావలెను

క్రిమి సంహారిలో రాజగు ఆటం బ్రాండు సుపర్. డి. డి. టి. (డి. డి. టి. + పిరిత్రియం + లిలేక్‌లలో యిమిడిన) కి రాజధానిలో ప్రతి పౌనకు మంచి డిస్ట్రిబ్యూటర్లు కావలెను. ఆకర్షణీయమైన మరకులు: రాజధాని యేజంట్లు,
శ్రీవేంకటేశ్వర జనరల్ యేజన్సీస్, తిరుపతి, (యం. యస్. యం)

WANTED
FOUNTAIN PENS
Foreign Make, Easily Saleable.
Stockist - Agents wanted on Commission.
Write to: M. Bhattacharyya,
7B, Golok Datta Lane, Calcutta-1

స్వీపు టిక్కెట్లు
1. బిగ్ హాస్పిటల్స్ గ్రాండ్ నేషనల్ డ్రా 10-3-47 15-2-47 వరకు టి 1 కి రు 7-8-0.
2. గ్రాండ్ డర్బీవారి డ్రా 12-2-47. 4-2-47 వరకు టి 1-కి రు 2-4-0.
3. లండన్‌డర్బీవారి డ్రా 15-2-47. 8-2-47 వరకు టి 1-కి రు 1-4-0. మరికొరు 12-4-0. 12 టిక్కెట్లుకొన్నవారికి 2 గాని లేక 1 ప్రైజుకట్టును.
N. B. :—M. O. పంపితే టిక్కెట్లు పంపెదము.
G. N. MURTHY,
Agent, Penugonda W. G. Dt.

1947 క్యాలెండరు
వివిధరకాలలో జారీయగునయితే సినిమాతారల ఫోటోలతో రంగురంగుల 1947 క్యాలెండర్లను మేము వల్లయివేయుదుము. ఒక డజను పూర్తి లాంపిల్ పెట్టు రు 3/8/—దీనిని ముందుగా పంపితే పోస్టేజి ఉచితము.
DEWAN BROTHERS
P. O. Box No. 1192, BOMBAY.

ఆల్ ఇండియా ఖాదీ అండ్ స్వదేశి ఎగ్జిబిషన్
కాంగ్రెస్ గ్రౌండ్సు — తేనాంపేట
ఉ. 11 నుండి రాత్రి 9 గం. ల వరకు
13-1-47 స్పెషల్ పొంగల్ కాలక్షేపములు
సా. 6. గం. లకు
గోపీనాథ్ — పార్టీ — నాట్యము
టిక్కెటు రు. 1/-
(కుర్చీలకు రిజర్వేషన్ అధికముగా రు 1/-)
ఈ ప్రత్యేక నాట్యమునకు కాంట్రిబ్యూటరీ ప్యాసులు నిలిపివేయబడినవి.
బొమ్మలాటం— హరిశ్చంద్ర మయూన కండం (ఉచితం)
ఖాదీ, ప్రదర్శనం, చిత్రపటములు మొదలైనవి.
గ్రౌండ్సుకు ప్రవేశము అ. 4/-
లౌడ్ స్పీకర్ యేర్పాటు యూనిత్ గ్రేట్ రేడియో కంపెనీవారిచే చేయబడినవి.

సౌలిన్ పక్షవాతము
కీళ్లనొప్పులుమున్నగువానికి ప్రసిద్ధిగాంచిన పుత్తూరు మూలికాతైలము
2 ఔన్సులు రు 1-8-0.
ఏజెంట్లు:
1. C. V. రంగారావుగారు, పంతపేట, నెల్లూరు.
2. స్మిత్ స్టాకింగు కంపెని, ఎస్ప్లనేడ్, మద్రాసు.

నీవు మెక్లిన్స్‌తో ఈరోజు పల్లు తోమినావా?

అవును, అది నాకు అనుకూలమైనది
మెక్లిన్స్
పెరాక్సైడ్
టూత్ పేస్టు
అందరు కెమిస్టులవద్ద, అన్నిస్టోర్లలో అమ్మబడును

కుంకుమ బొట్లు
రకరకాల మేహనుచ్చులు, పెగ, సవాయి ఫ్యాషనుకు న్యారంటీ చిత్రము: క్యాటలాగు ఉచితం. జి. వి. రెడ్డి, పాత్రయిటు, వి. రెడ్డి అండ్ కో. (రిజిస్టర్డు) పిఠాపురం. తూర్పు గోదావరి జిల్లా.

పోలీసు కాల్పులలో చనిపోయినవారికి పరిహారం

సంయుక్తరాష్ట్ర ప్రభుత్వనిశ్చయం

టోక్యో, జనవరి 11: సంయుక్తరాష్ట్రాల శాసనసభా శీతాకాలపు సమావేశము ఈ రోజున ఆరంభమయింది. పురుషోత్తమ దాస్ టాండన్ అధ్యక్షత వహించినాడు పనకొండు అడ్డన్నమెంటు తీర్మానాలు ప్రతిపాదించినారు. అందులో తొమ్మిది తీర్మానాలు ముస్లిమ్‌లీగ్ పార్టివారు ప్రతిపాదించినారు, యు. పి ప్రభుత్వమువారు ముసల్మానుల విషయములో భేదభావము లతో ప్రవరించినారనీ, కాన్పూరులో జనవరి 6-తేదిన నిరాయుధులైన కార్మికులనూన తుపాకులు కాల్పించినారని ముస్లిములేగాక పార్టీవారి తీర్మానాలు ఈ దాటించినారు. ప్రశ్నోత్తరాల సమయములో పండిత విజయలక్ష్మి హోంమాంత్రి ఖాను అనే భేదభావము ప్రభుత్వమువారికి లేదని చెప్పింది. ప్రశ్నలకు రాఫీ అహమ్మద్ కిద్వాయి సమాధానము చెప్పుతూ ఫతేఖార్ నెగ్రిట్ లో జరుగుతూ పైదీలను లాకీలతో కొట్టినందు కు అధికారవిచారణ జరిగిందనీన్నీ, అధికారులు లిఖితము చేసినట్లు తాను అభిప్రాయపడుచున్నట్లున్నూ చెప్పినాడు.

ప్రశ్నోత్తరకాలము తరువాత తరువాత పండిత గోవిందవల్లభపంతు ప్రసంగిస్తూ కీర్తిశేషుడు పండిత మదనమోహన మాలవీయను గురించి హృదయాలు ద్రవించేట్లుగా మాట్లాడినాడు. అధ్యక్షుడు పురుషోత్తమదాస్ టాండన్ పండిత విజయలక్ష్మి అమెరికాలో చక్కజెట్టిన వక్తృత్వాన్ని గురించి ప్రశంసించినాడు.

కాన్పూరు కాల్పుల విషయములో రాజకీయపక్షాల ప్రతిపాదనలు అడ్డన్నమెంటు తీర్మానము ముస్లిములేగ వారి వారు ప్రతిపాదించిన తీర్మానము ఒకేమాదిరిగా ఉందనిన్నీ ఈ కాల్పులవిషయములో చనిపోయినవారికి పరిహారమూ ఇవ్వబడుతుందనిన్నీ ఈ సందర్భములో కాన్పూరు జిల్లామేజస్ట్రేటును విచారించవలసిందిగా ప్రభుత్వమువారు తెలియజేసినారనీ అయితే జిల్లా మేజస్ట్రేటు విచారణ రిపోర్టు యింకా ప్రభుత్వమువారికి అందలేదనిన్నీ అధ్యక్షుడు చెప్పినాడు. అర్థన్నమెంటు తీర్మానము చర్చించడానికి సాయంత్రము నాల్గు గంటలకు నిర్ణయించినాడు.

కాన్పూర్ కాల్పుల విషయములో కాంగ్రెసు సోషలిస్టు కార్మిక నాయకుడు రాజారాం శాస్త్రి ప్రతిపాదించిన తీర్మానాన్ని గురించిన చర్చ సందర్భములో కార్మిక శాఖామంత్రి సంపూర్ణానంద్ ఈవిధముగా సమాధానము చెప్పినాడు. "కార్మికుల స్థితిగతులను విచారించేటందుకు ఒక విచారణ సంఘాన్ని నెలకొల్పడము అయింది. కార్మికుల, వేతనాల విషయమున్నూ త్వరలోనే నిర్ణయించడమున్నూ అవుతుంది. పంచదార మిలులలో కార్మికుల స్థితిగతులను చక్కచేయడానికి చర్యలు తీసుకోడమున్నూ జరుగుతుంది. కాన్పూరు కాల్పుల సందర్భములో స్థానిక కాంగ్రెసు కార్మిక నాయకులు ఏవిధమైన సాయమున్నూ చేయలేకపోయారు. స్థితిగతులు అలవికప్పిపోయినవి. కార్మికులకోర్కెలను మన్నించలేని భావాధ్యులు బాధ పడడానికిన్నీ వీలులేదు. నేను స్వయముగా కాన్పూరువెళ్లి చూచినాను. కార్మికులు ధ్వంసము చేసిన మిలులనుచూచినాను. ఊరేగింపు ప్రమాదకరమైన పాకు అంటించిన సందర్భములో ఊరేగింపు కార్మిక నాయకులు ఎవరున్నూ లేరు. ఆ కార్మికుల ఊరేగింపు తిలకుహాలులో సభ చేయడమునకోసము బయలు దేరిందని ఒక కొంతమందినీ నిరసూ పోలీసు స్టేషన్‌ను ధ్వంసము చేయడానికి ఊరేగింపు సాగించినారని ఒక కొంతమందినీ అంటున్నాడు. ఇందులో ఏది యథార్థమో ప్రభుత్వమువారికి తెలియదు. ఈ విషయమయి జిల్లామేజస్ట్రేటు విచారణ చేస్తున్నాడు. ఆ విచారణే కాకుండా కాన్పూరు కాంగ్రెసు కమిటివారున్నూ అధికార విచారణతో పోటీగా విచారిస్తున్నారు. ఈ భయములు రిపోర్టులు వచ్చేటంతవరకున్నూ ఈ విషయములో ఏమిచేయడానికి సాధ్యము అయే విషయము కాదు. అయా వివరాలు అన్నీ తెలిసిన తరువాత అవసరము అయిన న్యాయం ప్రభుత్వమువారు అమలుపరుస్తారు.

ఈ సర్దుతో ఈరోజు సమావేశము పూర్తిఅయింది. తిరిగి శాసనసభ సోమవారమునాడు ఆరంభము అవుతుంది.

పంజాబులో పత్తిగింజల ధర కంట్రోలు రద్దు

లాహోరు, జనవరి 11: పత్తిగింజల ధరకు, పత్తిగింజల నూనె ధరకు పంజాబు ప్రభుత్వం నేటినుంచీ కంట్రోల్ రద్దు చేసింది.

'కర్నాటక సంప్రదాయమనేది వాస్తవానికి ఆంధ్ర సంప్రదాయమే'

'జాతీయ భావాలు, స్వాతంత్ర్య అభిలాష సంగీతంలో వ్యక్తంకావాలి'

రాజమండ్రి ఆంధ్రగానకళాపరిషత్తు వార్షికోత్సవసభలో భావరాజు కృష్ణరావు, రాజమన్నారుగార్ల ప్రసంగాలు

రాజమండ్రి, జనవరి 12: నేడు ఆంధ్ర గానకళాపరిషత్తు వార్షికోత్సవానికి అధ్యక్షత వహించవలసిన న్యాయమూర్తి శ్రీ పి. వి. రాజమన్నారుగారు కారణాంతరాలవల్ల రాలేకపోయారు. వారి అధ్యక్షోపన్యాసం మాత్రం సభలో చదవబడింది.

మొదట సభాసదులకు స్వాగతమిస్తూ శ్రీ భావరాజు వెంకటకృష్ణారావుగారు ఇట్లా ఉపన్యసించారు:

ఆంధ్రదేశమున కంఠకును రాజమహేంద్రవరము నాయకమణి వంటిది. ఇచ్చట ఆంధ్ర విశ్వకళాపరిషత్తు నెలకొనియుండక పోవచ్చును. మరియొక రీతిగానీ నగరము కేంద్రస్థానము కాకపోవచ్చును కాని కట్టుకుట్టిన ఆంధ్ర సంస్కృతికి రాజమహేంద్రవరము కేంద్రస్థానమే. ప్రథమాంధ్రకావ్యమై వెలసిన నన్నయభట్టారకుని ఆంధ్రమహాభారతమును రాజరాజనరేంద్రుని కొలువును రాజమహేంద్ర వరమునకు పెట్టని సొమ్ములు అనియు, వేగిదేశ రాజులకు రాజమహేంద్రవరము నాయకకమణి యనియు, నన్నయయే వచించియున్నాడు. ఆంధ్రావళికి మోదము కలుగునట్లుగా రచింపబడిన ఆంధ్ర భారతము ఆంధ్రజాతి విశిష్టతకు నిదర్శనమై వెలయుచున్నది ఆంధ్ర నాగరికతకు మూలకారణమై నిలచియున్నది. ఆంధ్ర భాషకు అమూల్యాలంకారమై విలసిల్లుచున్నది. అనాటి దేశభావములతో ఆంధ్ర భారతము వటి యుత్తమకావ్యము వెలువడలేదు. భారతసారమును గ్రోలగల్గిన ఆంధ్ర జాతి యొక్క భాగ్యవిశేషమున రాజరాజనరేంద్రుని ఆనతి చొప్పున ఆంధ్రమున నన్నయ్య పుట్టి వేయేండ్లకాలము మహాభారతమును రచించెను. ఆ మహాకావ్య మెట్టిదో గాని, నేటికి నించుమించు వేయేండ్లుగా రాజమహేంద్రవరము సమస్తాంధ్ర సంస్కృతికిని ఆశ్రయమై తన కాంతిరేఖలను అన్నిదిశలందును వ్యాపింపజేయుచున్నది. మా నగరమును ఒరసికొనుచు ప్రవహించు గంగమ్మ (గోదావరి మహానది) కూడా ఆంధ్ర సాహిత్యమునకును ఆంధ్ర భాషాభివృద్ధికిని, ఆంధ్రసంస్కృతికిని మూలకందమై రెండువేల యేండ్లనుండి జీవాధారమై యున్నది. ప్రాకృత భాషలో అనాటికవులు రచియించిన మనోహర గాథలను (సప్తశతులను) ఏడు నూర్లను సేకరించి సంపాదించిన హాలచక్రవర్తి ఆంధ్రజాతీయుడే. శాతవాహన వంశజుడు. ఆ చక్రవర్తి రాజధాని యీ గోదావరి యొడ్డుననే యుండెను. దానిపేరు ప్రతిష్ఠానపురము. నేడు దీనిని పైఠాన్ అని పిలుచుచున్నారు. గోదావరి యొడ్డున రెండువేల యేండ్లనాడు గాథాసప్తశతి యు వలసెన. గోదావరిమహానది భాగ్యమేమని చెప్పగలము, ఇట్టి పుణ్యస్రవంతి దక్షిణగంగ ప్రవహించు రాజమహేంద్రవర భాగ్యమేమని చెప్పవచ్చును, అట్టి ఈ రాజమహేంద్రవరనగరము ఈ నాడు శ్రీ త్యాగరాజస్వామియొక్క శతవార్షికోత్సవ జరుపుట గొప్ప విశేషమగుచున్నది.

రాజరాజనరేంద్రునికి నూరేండ్లకు పూర్వము పాలించిన మొదటి చాళుక్యభీముడు నన్నయాదేశాంతరులైన నటనట గాయకులకు ఆంధ్రరాజధానియందు అంధ్రభూమియందు శాశ్వతమయిన ఆశ్రయమిచ్చి పోషించెను. చాళుక్యభీముడు అనాశ్రయాంగన చల్లన్నను సమస్త గాంధార విద్యాపేదిని యని బ్రస్తుతించెను. అటుపిమ్మట రాజరాజనరేంద్రుని కొలువునకు తరువాత రెండవ వైభవము నాడుకూడ రాజమహేంద్రవరము విద్యాస్థానమై అలరారెను. శ్రీనాథభట్టుమూర్తి, వీరారెడ్డి వేమారెడు, క్రొయ్యవేముడు. రాజమహేంద్ర పట్టణమున కంఠాభరణులై వర్ధిల్లినవారు వారలు తరువాతి కవులు, రసప్రియులు. సంగీతజ్ఞులు ఒకనాడు భరతసంగీతములకు పుట్టిల్లయిన ఆడిదగ్రామము నేడు తన తొలిటి గౌరవమును విఖ్యాతిని మాత్రము తలచుకొని తృప్తిపడవలసి వచ్చినది. రాజమహేంద్రవరపుర వైభవము అడుగంటిన వెనుక ఆంధ్రసంస్కృతి ఓరుగంటియందు నెలకొనెను. కాకతీయ సామ్రాజ్యము అంతరించిన తరువాత అది కొంతకాలము కొండవీడునను మరల కొంతకాలము రాజమహేంద్రవరమును ఆశ్రయించెను. ఈ రెండు రెడ్డిరాజ్యములను నశించిన పిదప ఆంధ్రసాహిత్య సంగీతములు తుంగభద్రానదీతీరమున దాటి విజయనగరమునందు తన్నాదాకుకొనెను. తరువాత నన్నయ్య సాహిణి వసంతభూపాలునివలె సంగీతజ్ఞులు, భరతశాస్త్రవేత్తలు, లక్షణవంతి గాంధర్వ విద్యావిశేషకులు, ఆంధ్రభూమిని జనియించలేదు. ఆంధ్రులు భాగ్యవైభవములు సంస్కృతి కొంతకాలము తుంగభద్రాతటమున విజయనగరమందు ప్రఖ్యాతికి వచ్చెను. తెనుగువారి సంగీత భరతశాస్త్ర పటిమ. సాళువ, తుళువ, అరవీటి రాజవంశములు ప్రాపునవెచ్చెను. రాళ్ళపాకవారి సంగీతము జగద్విఖ్యాతము వారి సంప్రదాయము ఎట్లుండెనో తెలిసికొనుటకు సాధ్యముగాకున్నది. ఇంచుమించుగా ఆకాలమునందే భద్రాద్రి రామదాసుని ప్రఖ్యాతి చెందిన కంచర్ల గోపన్న, రామలక్ష్మీనరశింహదాసులు గోదావరీ తీరమున ప్రభవించి, రామదాసుగారి యశస్సు కాలేటి యొడ్డున జనించిన త్యాగయ్యగారికి అన్నెరువు కలిగించెను.

విజయనగరసామ్రాజ్యమునకూడ శిథిలమైపోయినపుడు ఆంధ్రుల సంగీత భరతశాస్త్రములు తంజావూరి ఆంధ్ర నాయకరాజుల నాశ్రయించెను. తంజావూరి నాయకులలో సుతతుడు రఘునాథనాయకుడు. అతడు వాగ్గేయకారుడు. అతని పౌత్రుడైన సంగీత సంప్రదాయమునకు ఒక విలక్షణమైన మార్గాన్ని ఏర్పఱిచెను. ఆతని తరువాత నూటఏబది యేండ్లకు పన్నత్యాగరాజు జన్మించెను, ఆతని గురువు శొంఠి వెంకటరమణయ్య. తెనుగు దక్షిణమునకు బోయినను సంగీత భరత శాస్త్రములను విడువలేదని చాటుటకు ఈరెండు పేరే చాలును. త్యాగరాజు విశిష్టమైన సంగీత సంప్రదాయమును స్థాపించి ఒక గమక రసమయ తాళము ఈ మూడింటిని మేళవించి కీర్తనలను రచించి రామదాసువలె సంగీతము మోక్షసాధనమని సూచనగు చూపెను. తరువాత సంగీతమునందు అతనినిమించిన మేధావులు జనింపలేదు. సంగీతమునకు అతడు మేరుశిఖరమువంటివాడు ఆంధ్రుడై బుట్టి కృతులు రచించి అతి మధురముగ పాడి మోక్షమును పడయజేసిన త్యాగరాజు సంగీతము సాక్షాత్కరించు ఎల్లవారికు చిరస్మరణీయము: పూజ్యుడు: ఆతని కీర్తి మనకు సర్వదా స్మరింపఁ జెల్లును.

చారిత్రకదృష్టితో గడచిన పది శతాబ్దములను పరికించి చూచినయెడల పల్లవ రాజులచే న్యాపిలోనికి గొనిరాబడిన సంగీత విద్యా సంప్రదాయము విజయనగర చక్రవర్తుల శాలమున ఆంధ్ర సంప్రదాయముతో సమ్మేళనము నొంది కర్ణాట సంప్రదాయమను పేరుతో ఆంధ్ర, తమిళ, దక్షిణ కర్ణాట భూములందు విస్తరించియున్నది. నిజమునకు కర్ణాట సంప్రదాయమను పేరు సరియైనదికాదు. విజయనగర చక్రవర్తులు తాము కర్ణాట క్షితి పాలకులమని చెప్పుకొనుటచేత వారి యాదరణ చాలక్రింద వర్ధిల్లిన సంగీత సంప్రదాయమునకు కర్ణాట సంప్రదాయమని పేరు కల్గెను. నిజమునకు కర్ణాట సంప్రదాయ సంగీతమునకు పోషకకర్తలై వెలసినవారు సాళువ తుళువ అర్వీటి వంశజులైన ఆంధ్ర రాజులు. వారు పాషిచిన సంగీతము ఆంధ్రులది. కృష్ణా గోదావరీతీరి మధ్యస్థమైన ఆంధ్రదేశమున ప్రభవించి వర్ధిల్లినది, కావున నేడు కర్ణాటక సంప్రదాయమని వ్యవహరింపబడుచున్న సంప్రదాయము నిక్కముగా ఆంధ్ర సంప్రదాయము.

అట్టి ఆంధ్రసంప్రదాయమునే త్యాగరాజు ఉద్ధరించినాడు నూత్నములయిన మెరుగులు కూర్చినాడు. ఆంధ్రుడు తమిళ ప్రపంచమునకు తాను కూర్చిన నూతనాలంకారాలు శోభితమైన సంగీతముతో అనంద బాష్పములు నోలలాడించినాడు. అటువంటి నీయొక్క కీర్తి స్మరింప జెల్లజేయనకు?

దక్షిణమున కావేరియొడ్డున, తమిళుడు జన్మించి, తీర్థయాత్రకడిపి, పనుపడినపిన త్యాగరాజు సర్వత్రా ఆంధ్రుడు. అతని మాతృభాష ఆంధ్రము. అతడు శ్రీరాముని పై భక్తికలిగి ఆంధ్రభాషలోనే కీర్తనలు రచించి పాడినాడు కాబట్టి అగస్త్యుడు ఇట్టి త్యాగరాజు యొక్క నిర్యాణ వర్ధంతి జరుపుటలో రెండు విశేషములున్నవి. అందు మొదటిది ప్రధానమైనది-అతడు గానముచేసిన సంగీతము సూక్ష్మ మార్గదర్శనాదిగల ఆంధ్ర సంగీత సంప్రదాయము అని లోకమునకు వెల్లడిచేయుట. రెండవది—మొదట ఆంధ్రదేశమున గోదావరీయొడ్డున వెలసిన ఆంధ్ర సంగీత సంప్రదాయము దేశ దేశములందు వ్యాపించి నూతనశోభలను బడసి తుదకు కావేరియొడ్డున అమర యశస్సును సంపాదించినది. దానిని ఆ ధ్రువమైన మనము మరల ఆంధ్రభూమికి గొనివచ్చి త్యాగరాజు నారాధించి, ఆంధ్రభూమిని, గోదావరీ తీరమున పొదుకొల్పుట. ఇంచుమించు యాభయి సంవత్సరాలుగా చారిత్రక దృష్టిలో చూచినట్లయితే ఆగమాన్లుపడి, ఆంధ్ర ప్రాంతములకు పోయి తలదాచుకొని కర్ణాటక తెలుగువారి సంగీతమును మరల తెలుగుభూమికి తెచ్చుకొనదలచిన మనకెవ్వరు సాయపడరు? త్యాగరాజ శతవార్షికవర్ధంతి జరుపుటకిదియే ప్రధానోద్దేశము.

ఈ మహాసంచికనకు విచ్చేసిన మహామహులకు గాయకులకు, సంగీత శాస్త్రజ్ఞులకు, అభిమానులకు, పోషకులకు మా స్వాగతము. మా అభిలాష, మా ప్రయత్నము, మా కార్యక్రమము నిర్విఘ్నముగా సాగునట్లు మీరు తోడ్పడుదురుగాక

సభ కధ్యక్షత వహించిన శ్రీ రాజమన్నార్‌గారిలా ప్రసంగించారు:

మహాజనులారా, నేడు ఆంధ్ర గాన కళాపరిషత్తు తృతీయ వార్షికోత్సవానికిని, తత్సందర్భంలో ఏర్పాటుచేసిన విద్వత్సభకును అధ్యక్షత వహించమని నన్ను ఆదరంగా ఆహ్వానించి ఇంతగా గౌరవించినందుకు గౌతమీ విద్యాపీఠం వారికిన్నీ, పరిషత్ కార్యనిర్వాహక వర్గం వారికిన్నీ ఎంతో కృతజ్ఞుణ్ణి. ఇటువంటి ఉదాత్తమైన పదవికి నేను ఏ యర్హత మూ అర్హుణ్ణి కానని నిస్సందేహంగా నాకు తెలుసును. తెచ్చుకోలుగా వినయంతో చెప్పడంలేదు. ఎంగుకంటే నిజంగా నేను సంగీతశాస్త్ర పారంగతుణ్ణి కాను, సరికదా సామాన్యంగాకూడా సంగీతవిద్య అభ్యసించినవాణ్ణికాను. ఉన్నదల్లా సంగీతం అంటే అభిరుచి, గౌరవం. అనిమాత్రం సరిపోదని ఎరుగుదును. కనుక, విద్వాంసులు, గాన విద్యా నిష్ణాతులు, శాస్త్రజ్ఞులు, రసికాగ్రేసరులు, సహృదయులు ఇందరితోనిండి, రాజిల్లుచూపుండే ఈ సభకు నమ్రతతో నమస్కారం చేస్తున్నాను, నా సాహసాన్ని క్షమించి, నా లోపాల్ని మన్నించమని వేడుకొంటూ...

నాకు అమిత సంతోషదాయకమైనటువంటి ఒక స్వంత విషయం మాత్రం చెప్పడానికి కుతూహల పడుచున్నాను. నేను పుట్టింది ఈ రాజమహేంద్రవరంలోనే. ఈ మహాపట్టణంలోనే నాకు ఇంత గౌరవం ప్రాప్తించడం నాకు గర్వకారణం కాదా!

సంగీతం మహాసముద్ర. దూరంగా నిలుచుకొని 'అదిగో చూడండి' అని చెప్పడానికికూడా నాకు శక్తిలేదు. సమగ్రంగా సంగీతశాస్త్రజ్ఞానం సంపాదించడానికి ఒక సామాన్యుడికి జీవితం చాలదు. ఇక్కడ నేను 'పండితుల సన్నిధినుంచుక బోధపరిచితె కలుగుకొన్న దేమంటే—నాకు తెలియుంది ఇంత ఉన్నదని, ఈ జన్మలో పూర్తిగా తెలుసుకోలేనని. అయినా తప్పనిసరిగా నాలుగు ముక్కలు నేడు చెప్పితే స్థానబలిమి మాత్రాన అని ఊహించుకోగలను.

మనదేశంలో సంగీతానికి ఇచ్చిన ఉన్నతస్థానం ఇతర ఏ దేశంలో ఇవ్వలేదు. పురాతన గ్రీసుదేశంలో చాలా ముఖ్యస్థానమే ఇచ్చారుగాని అది విద్యా విధానంలోనే. మనవారు అంటే పూర్వులు సంగీతం కేవలం వినోదార్థంగా ఏర్పడిన కళగా గణించలేదు.

"ధర్మార్థ కామమోక్షాణా మిదమేకైక సాధనం"

అని సంగీతరత్నాకరంలో వాక్కుంది. ఆ భావమే విపులంగా ఉంచి ఈ క్రింది శ్లోకంలో.

త్రివర్గఫలదాస్సర్వే
దానయజ్ఞ జపాదయః
ఏకం సంగీత విజ్ఞానం
చతుర్వర్గ ఫలప్రదం.

సంగీతం ఒక సౌగంధగా వర్ణించారు. భక్తి యెంత మోక్షోపాయమో సంగీతం కూడా అట్టిదే అని నిర్వచించారు.

కామం వసామి వైకుంఠే
నయోగి హృదయే రవౌ
మద్భక్తా యత్ర గాయంతే
తత్ర తిష్ఠామి నారద.

అని భగవాన్ వాక్యంగా చెప్పారు.

త్యాగయ్యగారి కీర్తనలు ఇటువంటి భావాలతో నిండి ఉంటుంది:

"సంగీతజ్ఞానము, భక్తి వినా సన్మార్గము గంగే మనసా —ఫేనాన్వయ
"సంగీత శాస్త్రజ్ఞానము సారూప్య సౌఖ్యదమే మనసా —ముఖారి
"మోక్షము గలదా, భువిలో
జీవన్ముక్తులు గానివారలకు
సాక్షాత్కార నీ సద్భక్తి
సంగీతజ్ఞాన విహీనులకు" —సారమతి
"స్వర రాగసుధా రసయుత భక్తి
స్వర్గాపవర్గములా, ఓమనసా"
—శంకరాభరణం

ఇంతటి విలువైన్నో!

నాకు తెలిసినంతవరకు ఇంకెవ్వరూ సంగీతాన్ని తమరుగుల్లో ఇంతగా ప్రవేశింపజేయలేదు. ఇష్టదైవముల కీర్తనలూ భజనలూ, పేదుకొంటూ, పూజిస్తూ గీతాలు, కీర్తనలు చేశారేగానీ సంగీతంయొక్క మహత్తరమైన ప్రభావాన్ని ఈ విధంగా ఎవ్వరూ వర్ణించలేదు.

అనుకోకుండా మనకు సంప్రదించిన కర్ణాటక సంగీత సాంప్రదాయం దాక్షిణాత్యులైన అందరికీ, అంటే ఆంధ్రులకు అచ్చటివారు, కన్నడులకు, కేరళ దేశీయులకు అందరికీ చెందిన ఆస్తి. ఒక సమిష్టికుటుంబానికి చెందిన పితార్జిత స్వాస్థ్యం. శంకరాభరణం తెలుగు రాగమునగా, ఖరహరప్రియ కన్నడరాగమును, నీలాంబరి అరవ రాగమునా? రాగతాళాలు, లక్షణాలు, అవరోహణావరోహణ క్రమాలు, మూర్ఛనలు, గమకాలు, స్వరప్రస్తారాలు ఇత్యాదులన్నీ అందరికీ సమానమైన సంగీత ధనము.

అంతేగాదు, మహనీయులైన వాగ్గేయకారుల కృతులన్నీకూడా ఇట్టివే. అవి ఏ భాషలోనివైనా, దీక్షితులు సంస్కృతంలో, త్యాగయ్య తెలుగులో, పురందరదాసు కన్నడంలో అరుణాచల కవి అరవంలో పాడినప్పటికీ అన్నీ కర్ణాటక సాంప్రదాయానికి చెరినవే. గృహ సంఘర్షణలు, భేదాలు పెంచుకోవడం అవివేకపు చేష్టలు.

అయినా, ఆంధ్రులైన మనకు ప్రత్యేక భాగ్యతలు కొన్ని ఉన్నవి. ఆ విధంగానే అరవలకు, ఇతరులకున్నూ. ఎందుచేతనంటే త్యాగయ్య మొదలైనవారు గాయకులు మాత్రమే గాక కవులు కూడాను వారి కృతుల్లో సంగీతం సాహిత్యం సమ్మిళితంగా ఉంటుంది. శబ్దరూపమైన సాహిత్యాన్ని 'మాట' అని, స్వరరూపమైన వర్ణమెట్టును 'భావ' అని అంటారు. ఈ రెంటినీ చేసేవారు "వాగ్గేయకారులు"

వాఙ్మాధురుర్యత్ తేగేయం
భావురిత్యభిధీయతే,
వాచం గేయంచ కురుతే
యస్సవాగ్గేయ కారకః.

ఆంధ్రసాహిత్యం, ఆంధ్ర విజ్ఞానం, నశించకుండా ఉండవలెనంటే ఆంధ్ర సంగీత వాఙ్మయాన్ని కాపాడడం మా మొదటి భాగ్యత. సుప్రసిద్ధ వాగ్గేయకారుల కృతులు మొన్నమొన్నవరకు గురుశిష్యపారంపర్యంగా జీవిస్తూ ఉన్నవి ఇటీవల త్యాగయ్యగారి కృతులు కొన్ని క్షేత్రయ్యగారి పదాలుకొన్ని అచ్చయినా, తృప్తికరంగా లేవు. సమగ్రంగా ఆసలేలేవు భక్తిరస పూరితాలైన కీర్తనలు చేసిన వారిలో త్యాగయ్య, శృంగారాత్మకంగా పదాలు వ్రాసినవారిలో క్షేత్రయ్య అగ్రగణ్యులు, నిస్సందేహంగా. కనుక వారికృతులు కాపాడడం మన ప్రథమ కర్తవ్యం.

ఆంధ్ర వాగ్గేయకారులు వీరిద్దరేకాదు. వీరి తరవాత తరగతివారైనా వారిని అల్పత్వంగా పదిలిపెట్టడంవల్ల మనమే దరిద్రులమవుతాము. ఇంగ్లీషు వాఙ్మయంలో షేక్స్పియరుకు ఒక్కనికే కాస్త్రం? భద్రాచల రామదాసు, తాళ్లపాక చిన్నయ, ఘనంజీనయ్య, గిరిరాజకవి, వీరభద్రయ్య, కొంటి వెంకట సుబ్బయ్య మొదలైనవారు ఎందరో మహానుభావులు—వీరుగాక తమిళులుగా నుండియు ఆంధ్ర భాషలో కృతులల్లినవారు ఇంకెందరో శాస్త్రజ్ఞులవంటివారు.

శృంగారరసాత్మకమైన పదాలు చేసినవారు ఘటపల్లి వారు, జటపల్లివారు, ఇరుకొండవారు, వేణంగివారు మొదలైనవారు, ప్రత్యేక మార్గాంకితంగా వ్రాసిన పదములు, జావళీలు వందలుగా నున్నవి.

తాళ్లపాక అన్నయాచార్యులు తన పదాలు ఎటువంటివని చెప్పినాడోవినండి.

ప్రకృతులై శాస్త్రములై
పురాణ కథలై సజ్జన పారంబులై
యతిలోకగమ్య వీధులై
నివిళ మంత్రార్థ బుద్ధులై నీతులై
కృతులై వేంకటపతిపై పల్లవి
రతిక్రీడా రహస్యాంబులై
సతులై తాళ్లపాక యన్నయ
వచోనూత్న క్రియల్ చెన్నగున్.

వీళ్ళ కృతులు, పదాలు కొన్ని లోకజ్ఞులిఖిత భాండాగారంలో, సాహిత్య పరిషత్ పుస్తక భాండాగారంలో, తంజావూరు పుస్తకభాండాగారంలో ఉన్నవి. ఆచిరకాల, పుస్తకాల్లో వ్రాయకుండా వదలున్నవి. వీటిని సేకరించి, పోగుచేసి, పరిష్కారంచేసి, ప్రకటించడం ఆంధ్రులకు విధ్యుక్తమైన కార్యం. అట్టి కార్యం ఆంధ్ర గాన కళాపరిషత్తు చేస్తే అసంస్థ సార్థకమై వందనీయం అవుతుంది.

ఇంగ్లీషువారు ఈ పంచర్యంలో, ఎంత ప్రయత్నించినా పాటలుంటేనే పాడితేనే పాట అవుతుంది ప్రధానంలోనిది పాటలు నశించిపోతే, అంతకాలానికి వాటిధోరణి తెలియకపోవచ్చును. త్యాగరాజు వంటి వాగ్గేయకారుని కీర్తనలే ఆదికవులు వాఙ్మయంగా లభించినప్పటికి గేయంగా వాటియాపం అజ్ఞాతంగా ఉన్నవి. గురుశిష్య పంపరగా తీర్చిన కొందరు, పరిజ్ఞులైయున్నారు. వారు గతిస్తే ఎంతో జ్ఞానం బూడిదపాలై పోక తప్పదు. స్వరపరచడమేకాక, అపూర్వమైన, వాడుకలోలేని కృతులను రికార్డుచేయిస్తే చాలా ఉపయోగకరంగా ఉంటుంది.

ఈ విధంగా పూర్వ ఆంధ్ర సంగీత వాఙ్మయాన్ని కాపాడడం మన మొదటి భాగ్యత.

రెండవది: ఈ వాఙ్మయంలోఉన్న గుణగణాల్ని ఆంధ్రులకు పరిచయం చెయ్యడం. వాగ్గేయకారులు సామాన్యులు కారు. వ్యాకరణం, ఛందస్సు, అలంకార శాస్త్రములు, అష్టమట జ్ఞానము కలవారు. వారి కృతుల్లో భక్తి, శృంగారం, కరుణ, శోకం మొదలైన రసములు వ్యక్తపడుచున్నవి. విశేషించి శృంగారరసము వాఙ్మయాన్ని, భరతశాస్త్రం, అలంకారరసప్రకరణంతో అధ్యయించి విమర్శించుకుంటే ఆనంద పరవశులై పోగలం. అయితే దీనికి ఎక్కువ కృషి అవశ్యకం. నాయకనాయికాభేదాలు, స్థాయీభావ, విభావ, సాత్త్విక సంచారీభావాలు, దశావస్థలు, విలాసాది చేష్టలు వీటి నన్నింటిని దృష్టిలో వుంచుకొని చేసిన కృతులలోని స్వారస్యం మనం సంపూర్ణంగా గ్రహించాలంటే అందుకు యోగ్యత మొదట సంపాదించుకోవాలి.

ధీరోదాత్తుడంటే ఎట్టివాడో, అభిసారిక అంటే ఎట్టిదో, విప్రలంభం అంటే ఏమో తెలియకపోతే క్షేత్రజ్ఞపదాలలో ఉండేరసం, రామణీయకం ఎలా బోధపడుతుంది? మరిన్నీ, ఈ శృంగారవాఙ్మయం కాస్తాంతో చాలావరకు సంబంధం గలది. గీతవాద

1947 లో మీ అదృష్టము

